Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	పాత రేట్లు	కొత్త రేట్లు
	ఉ. కు. పై	ఉ. కు. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకి	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజర్ అండ్ సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అపరోన్, లైన్ బ్లాకులు
మంచిలో చేయించుకోగలరు
ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 6 :: సంచిక 10 | విజయవాడ, జులై 10, 1965 శనివారం | 6 పేజీలు :: 8 పైసలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక పిటిషన్ త్రోసివేత

ఆయనపై చేసిన ఆరోపణ రుజువు కాలేదన ట్రిబ్యునల్ నిర్ణయం



("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పై దాఖలుచేసిన ఎలెక్షన్ పిటిషన్‌ను ఖర్చులతో త్రోసివేస్తూ ట్రిబ్యునల్ జడ్జి శ్రీ ఏ. శ్రీనివాసాచారి నేడు తీర్పుచెప్పారు.

ప్రతివాది అవినీతి పద్ధతులను అవలంబించినట్టు చేసిన ఆరోపణను తనముందు వుంచిన సాక్ష్యం రుజు పరచలేదని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అవినీతి పద్ధతులను అవలంబించినట్టు శ్రీ సి. హెచ్. సుబ్బారావు తన ఎలెక్షన్ పిటిషన్‌లో ఆరోపించారు.

శ్రీ సుబ్బారావు విరంగిపురం నియోజక వర్గం వోటరు. ఈ నియోజకవర్గంనుంచి కిందటి ఎన్నికలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీకి ఎన్నికయారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డితో పోటీచేసిన శ్రీ జె. దండ్రమోళి పిటిషన్‌కు రెండవ ప్రతివాదిగా వున్నారు.

అవినీతి పద్ధతులను విరూపించడానికి తన ముందు వుంచిన సాక్ష్యం లోపభూయిష్ఠమైనదనీ, అసంగతమైనదనీ జడ్జి పేర్కొన్నారు. లండగొండి తనాన్ని రుజువు చేయాలంటే నిర్వివాదమైన సాక్ష్యధారాలు అవసరమని అయిన చెప్పారు.

తన ఎన్నిక అవకాశాలను మెరుగుపరచడానికై మొట్టమొదటి ప్రతివాది శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రిగా తన పదవి గల అధికారాలను దుర్వినియోగం చేసినట్టు ఎక్కడా రుజువు కాలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. అవధికాలం హోదాలో మంత్రులు అమలైనాగాని, తమ పార్టీ తరపునగాని ఎన్నికల ప్రచారంచేసుకొనడంపై బహిరంగ పిదీలేదనికూడా న్యాయమూర్తి పేర్కొనారు. ఈ అభిప్రాయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు లోగడ ఇచ్చిన ఒక తీర్పును ఉదహరించారు.

ఈ ఎన్నిక పిటిషన్‌పై విచారణ 1964 ఏప్రిల్‌లో ప్రారంభమైంది. వారి తరపున 68 మంది సాక్షులను, మొదటి ప్రతివాది తరపున 43 మంది సాక్షులను విచారించడం జరిగింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికావకాశాలను మెరుగుపరచడానికై అవినీతి పద్ధతులను దుర్వినియోగంచేసినట్టు ఆరోపించబడిన నాదెండ్ల మనికి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఆర్. ఎ. నరసింహారెడ్డిని కోర్టు సాక్షిగా విచారించడం జరిగింది. ఈ సాక్ష్యం, ఎగ్జామినేషన్, క్రాస్‌ఎగ్జామినేషన్లను వారాలు అయిలో 217 పేజీలు వచ్చాయి.

ఇటీవల జరిగిన ఎన్నికల విచారణలలో విశేషాన్ని కలిగి తీర్చిన ఈ విచారణ ఫలితాన్ని నవంబరునికై నేడు అధికారుడి ట్రిబ్యునల్ వెల్లడి వచ్చాడు. మైనస్ 118 పేజీలగల తీర్పులోని క్రియాత్మక భాగాలను న్యాయమూర్తి శ్రీ శ్రీనివాసాచారి చదవడానికి గంటం పావు పట్టింది.

ట్రిబ్యునల్ ఎదుట సాక్షులు ఇచ్చిన సాక్ష్యాలను, పిటిషనర్ న్యాయవాది, ప్రతివాదుల న్యాయవాదులు చేసిన వివాదాలను న్యాయమూర్తి తన తీర్పులో సమగ్రంగా సమీక్షించారు.

బి. డి. ఒ. పాత్ర

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక అవకాశాలను మెరుగుపరిచడంలో ప్రధానపాత్ర వహించినట్టు ఆరోపించబడిన నాదెండ్ల బి.డి.ఒ ప్రవర్తన తీరు ఈ కేసుకు సంబంధించిన అంశాలు కానేకావని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ఈ కేసులో ఎంతగా బాధిపడడం జరిగినా, నిబంధనలను ఎంతమాత్రం పాటించకుండా అస్పష్టమైన మనుగడ చేయడం జరిగినందుకుమాత్రాన వోటర్లు శ్రీ బ్రహ్మానందరెడ్డికి వోటు చేయడానికై వాటిని ఉపయోగపడుతుందా ఇర్వడం జరిగినట్టు భావించడానికి ఆధారం తగినంతగా కన్పించడం లేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. పరిస్థితులను బట్టి ఈ హింసాత్మకం ఎంతబలవత్తరంగా ఉన్నట్టు కన్పించినా అది ఆధారంగా ఒక నిర్ణయానికి రావడం సమర్థనీయం కాదని కూడా న్యాయమూర్తి వివరించారు.

పద్ధతులదాం ధోరణిలో ఉన్న వ్యక్తి, నేరంలో తానుకూడా భాగస్వామే కనుక ఆ వ్యక్తి సాక్ష్యం విలువ ఇవ్వడానికి అర్హమైనది కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డి కాని, ఆయన ఎన్నికల ఏజెంటయిన శ్రీ వెంగళరెడ్డికాని వోటర్లకు డబ్బును పెట్టినవిధంగా పిటిషనరు సందేహ రహితంగా రుజువుచేయలేకపోయారని న్యాయమూర్తి పేర్కొనారు. ఉద్యోగాల ఏర్పాటుచేసిన వాగ్దానాలు లంచగొండితనం క్రిందకు రావని అన్నారు.

వోట్లను వాగ్దానం చేసి మొట్టమొదటి ప్రతివాది నుంచి డబ్బు తీసుకుంటున్నట్టు చెప్పబడుతున్న కొన్ని నవ నాయకులను పిటిషనరు విచారించలేదు న్యాయమూర్తి పేర్కొన్నారు.

రెండవ ప్రతివాది అయిన శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ట్రిబ్యునల్ ఎదుట

(మిగతా 2 వ పేజీలో)

ప్రభుత్వ పత్రాల పరిరక్షణ కేంద్రభవనాలకు మొన్న హైదరాబాద్‌లో ప్రధాని శాస్త్రి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో. ఆయనకు కుడిప్రక్క ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చూడవచ్చు

ఆంధ్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ

ఎన్నిక వివాదంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి నెగ్గినందువల్ల సులభం కాగలదని వార్త

కనీసం ముగ్గురికి కొత్తగా స్థానంలభించే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 9—

ముఖ్యమంత్రి ఎన్నిక వివాదంలో తాను నెగ్గినందువల్ల, శ్రీ బ్రహ్మానందరెడ్డికి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే మార్గం సుగమమైనది.

శ్రీ పి. వి. జి. రాజుకు పూర్తి స్వస్థత చేకూరనంతవరకు, శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఆకస్మిక మృతికారణంగాను తన మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును పస్తుతం కర్నూలుజిల్లా గిద్దలూరులోనున్న శ్రీ బ్రహ్మానందరెడ్డికి వైర్‌లెస్‌ద్వారా తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డితో కలసి నేటి సాయంత్రం కడప చేరుకుంటారు.

వీరు కడపజిల్లా రాజకీయ మహాసభలో పాల్గొంటారు.

శ్రీ పి. వి. జి. రాజుతో సహా, మరి ఒకరిద్దరిని మంత్రివర్గంనుంచి తొలగించి కొత్తవారిని చేర్చుటనే విషయంలో శ్రీ సంజీవరెడ్డితో సంప్రతించి ఆయన సహకారం తగు దర్యాప్తు గైకొనగలరని ఇక్కడి రాజకీయ వర్గాలవారు పేర్కొన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రయత్నం

తనను మంత్రివర్గంలో చేర్చుకొనాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి గట్టిగా కోరుతున్నారు.

ఈ విషయాన్ని శ్రీ తిమ్మారెడ్డి రహస్యంగా దాదాపు నిన్న గిద్దలూరులో జరిగిన కర్నూలుజిల్లా రాజకీయ మహాసభలో తన కొర్కెను బహిరంగంగా ప్రకటించారు.

శ్రీ ఆలపాటి వెంకటరామయ్య స్థానంలో శ్రీ ఆల్లూరి బాపిరెడ్డిని అవకాశం కలదని ఒకవేళ శ్రీ పి. వి. జి. రాజును మంత్రివర్గం నుంచి తొలగించడానికి ముఖ్యమంత్రి నిర్ణయించిన ఎడంలో తూర్పు గోదావరి జిల్లానుంచి ఒకరికంటె ఎక్కువ సంఖ్యలోగల "రాజు" ఉ మంత్రి పదవి కోరగలరని తెలుస్తున్నది.

వీరిలో శ్రీయుతులు ఎం. వి. ఎస్. సుబ్బరాజు (బీకేపీ) రాజా కృష్ణంరాజు బహదూర్, ఎస్. రామభద్ర రాజులు వున్నారు.

తదితరులు శ్రీ సుబ్బరాజులు అసమర్థులుగా వుండవచ్చునని కూడా తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వచ్చే ఆదివారం సాయంత్రానికి హైదరాబాద్ తిరిగి వస్తారు. అప్పుడు ఆయన ఉద్దేశాలు కొంతవరకు తెలియ రాగలవు.

ఏమైనప్పటికి కడపజిల్లా వర్షాకాల సమావేశం ముగిసిన తర్వాతనే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ జరగవచ్చునని మాత్రం తెలియవచ్చింది.

గుంటూరు జిల్లా ప్రజలు మంచివారా, డబ్బుగలవారా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గిద్దలూరు, జులై 9— గుంటూరు జిల్లా ప్రజలు మంచివారా, డబ్బుగలవారా?

ఈ ప్రశ్నపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉక్కు శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డి భిన్నాభిప్రాయాలు వెల్లడించారు.

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన కర్నూలు జిల్లా రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి కర్నూలు జిల్లా పూర్వాంధ్ర రాష్ట్రానికి రాజధానిగా కీలకస్థానం వహించిందని, గుంటూరు జిల్లా దాని పెద్దదయి నప్పటికీ కర్నూలు జిల్లాకే దేశంలో పెద్దపేరు వచ్చిందని అన్నారు. అంతే కాకుండా, గుంటూరు జిల్లా పెద్దదైన "మేము కొంత మంచి వాళ్ళము. అయితే కర్నూలు జిల్లా వారు స్నేహపాత్రులు" అని ఆయన అన్నారు.

మహాసభను ప్రారంభించిన శ్రీ సంజీవరెడ్డి తమ ఉపన్యాసంలో ఈ ప్రవక్త టీకొచ్చి ఇలా చమత్కరించారు:

"గుంటూరు జిల్లాలో పంచాయతీ సమితి అధ్యక్ష పదవికోసం లక్ష రూపాయలు ఇచ్చారా అర్థం పెడతారు. ఎం. ఎల్. ఏ. కావాలంటే నాలుగైదు లక్షలదాకా అర్థంపెడతారు. మరి వాళ్ళనే మంచివాళ్ళం అంటారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు." దాంతో సభ్యులంతా గొల్లున నవ్వారు.

వియత్నాం సంక్షోభం:

సైగాన్‌లో అమెరికా రాయబారిగా శ్రీ కాబట్‌లాడ్జ్ తిరిగి నియామకం

జనరల్ మాక్స్‌వెల్ టెయిలర్ రాజీనామాకు ప్రెసిడెంట్ జాన్సన్ సమ్మతి

గురువారంనాటి సంఘర్షణలలో 100 మంది ప్రభుత్వ సైనికులు, ఆర్గురు అమెరికన్‌లు మృతి

వాషింగ్టన్, జులై 9—

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా రాయబారిగావున్న జనరల్ మాక్స్‌వెల్ టెయిలర్ చేసిన రాజీనామాను ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఆమోదించారు. ఈ పదవిలో శ్రీ హెన్రీకాబట్ లాడ్జిని నియమించినట్టు ఆయన ప్రకటించారు.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వంతోను, జనరల్స్‌లను కాల్చివేశారు. మరి పదిమంది అమెరికన్ సైనికులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ పోరాటం దియన్ హోవాకు ఉత్తరంగా అడవులలో జరిగింది.

100 మంది ప్రభుత్వ సైనికుల మృతి

సైగాన్ నుంచి వాయవ్యంగా 60 కిలో మీటర్ల దూరంలో ప్రభుత్వ సైనికులపై వియత్‌కాంగ్ గెరిల్లాలు నిన్న పెద్ద యెత్తున దాడి చేయగా సంభవించిన పోరాటంలో నూరు మంది ప్రభుత్వ సైనికులు, కొంతమంది అమెరికన్ సహాయకులు మృతులైనారు.

ప్రభుత్వ సైనిక దళాలు టాయిన్ ఖాన్ ప్రాంతంలోని తయోథెర్ టి-యింగ్ రబ్బరు తోటకు సమీపంలో శిక్షణ పొందిన గస్తీ దళానికి మెరుపు దాడి త్రోవగా ఈ దాడి జరిగింది.

మరణించిన గాయపడిన అమెరికన్ సైనికులు, వైమానిక దళానికి చెందినవారు. అమెరికా పక్షానికి సంభవించిన నష్టాలను ప్రకటించడానికి అమెరికన్ సైనికాధికారులు నిరాకరించారు. ఈవిధంగా ప్రకటిస్తే వియత్‌కాంగ్ దళాలకు అది ప్రయోజనకరం కాగలదని వారు చెప్పారు.

ఇది ఇలావుండగా కొంటుమ్ రాష్ట్రంలో మరొక జిల్లా ముఖ్యపట్టణమైన దాక్‌లోపై వియత్‌కాంగ్ గెరిల్లాలు మొన్న రాత్రి మెరుపు దాడిచేసి, పట్టణాన్ని స్వాధీనపరచుకున్నారు. ఇదిగాక ఇదే రాష్ట్రంలోని మరొక జిల్లా ముఖ్యపట్టణమైన బౌమోరాంగ్ అనే పట్టణాన్నికూడా గెరిల్లా దళాలు ఆక్రమించుకున్నారు.

ఆంధ్ర యూనివర్సిటి బి. ఎస్‌సి. పరీక్ష ఫలితాలు

6 వ పేజీలో

మికోయాన్‌తో కె.డి. మాలవీయ చర్చలు

మాస్కో, జులై 9 — కేంద్రప్రభుత్వం మంత్రులు, ఇంధనాల శాఖ మాజీమంత్రి శ్రీ కె. డి. మాలవీయ మొన్న ఇక్కడ ప్రెసిడెంట్ మికోయాన్‌తో కలసుకొని, పరస్పరం అనక్తిగల అంశాలగురించి చర్చించారు.

ఆ సమావేశం మైత్రీ పూర్వకమైన, సహృద్భావ పూర్వమైన వాతావరణంలో జరిగిందని ప్రెస్టా ప్రకటించింది.

కమ్యూనిస్టు పార్టీనుంచి ఇద్దరు రాజీనామా

హైదరాబాద్, జులై 9—మహబూబ్ నగర్ జిల్లా వామపక్ష కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. శ్రీనివాసరావు నల్గొండజిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కె. వెంకటరామారావుతో కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేశారు.

నాల్గు రష్యన్ జిలాంతర్గాముల సేకరణకు ఇండియా ప్రయత్నం

చర్చలకై త్వరలో మాస్కోకు రక్షణ శాఖ ప్రతినిధి వర్గం ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 9—

భారత నౌకాదళానికి రష్యానుంచి జిలాంతర్గాముల కొనుగోలుకు సంబంధించిన సమస్యలపై చర్చలకుగాను రక్షణశాఖకు చెందిన ప్రతినిధివర్గం ఈ నెలలో మాస్కో వెళ్ళనున్నది.

రక్షణ శాఖలో అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎల్. సేథి ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. భారత నౌకాదళానికి చెందిన కొందరు సీనియర్ ఉద్యోగులు ఈ ప్రతినిధి వర్గ సభ్యులుగా ఉంటారు.

ప్రథమంగా రష్యానుంచి నాలుగు జిలాంతర్గాములను సేకరించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, సదికొన్ని జిలాంతర్గాములకై తరువాత ప్రయత్నాలు జరగగలవని తెలుస్తున్నది.

భారత నౌకాదళ నిర్మాణాలు అంతా బ్రిటిష్ నౌకాదళ పద్ధతిలో ఉన్నందున బ్రిటన్‌నుంచి జిలాంతర్గాములు కొనగోలుచేయడానికై భారత ప్రభుత్వం మొదట ప్రయత్నించింది. అయితే అర్థిక సంబంధమైన చిక్కులవల్ల ఈ ప్రయత్నాలకు విరామం కలిగింది. ఇప్పుడు మళ్ళీ ఆ పనిని చేపడుతున్నది.

భారతదేశం జిలాంతర్గాములను సేకరించాలనే లోగా భారత నౌకాదళ సైనికులు ఈ జిలాంతర్గాములను నడపడం, ఉపయోగించడం మొదలైన వాటిలో శిక్షణ పొందడానికి గాను బ్రిటిష్ ప్రభుత్వం ఒక జిలాంతర్గామిని రెండు నెలపాటు ఉపయోగించుకొనడానికై కేటాయించింది. ఈ బ్రిటిష్ జిలాంతర్గామి త్వరలో మద్రాస్ రేవుకు చేరుతుంది.

ప్రతి సంవత్సరం కొన్ని నెలల పాటు దక్షిణ అరేబియా సముద్రం నుంచి ఒక జిలాంతర్గామిని పనుకూర్చడానికి బ్రిటిష్ అంగీకరించిన నిమిత్తం రక్షణ మంత్రి శ్రీ చవాన్ లోగడ పార్లమెంటు సమావేశంలో ప్రకటించారు.

రాష్ట్రపతి భద్రాచలం పర్యటన కార్యక్రమం

జమ్మూ, జులై 9— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ నెల 13 వ తేదీ ఉదయం హైదరాబాద్‌నుంచి ప్రత్యేక రైలులో కొత్తగూడెం వస్తారు. ఉదయం 8.30 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌వద్ద రాష్ట్రపతికి ఘన స్వాగతం ఏర్పాటు. 9.30 గంటలకు సింగరేణి స్టేడియమ్‌ను సందర్శించి అక్కడ నిర్మించిన సంతకపు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు.

తరువాత 9.40 గంటలనుంచి 10.30 గంటల వరకు భద్రాచలం పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 10.40 గంటలనుంచి 11.30 గంటలవరకు రాష్ట్రపతి దేవాలయ మర్యాదలతో సత్కరిస్తారు. పిదప రాష్ట్రపతి దేవాలయంలో పూజ చేస్తారు. 11-30 గంటలకు రాష్ట్రపతి కొత్తగూడెం రైల్వే స్టేషనుకు ప్రయాణమవుతారు. సారిలో వాల్తాందలోని కొత్తగూడెం ధర్మల్ స్కీము సమీపాన పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటకల్లా హైదరాబాదు బయలుదేరి వెళతారు.

ఇజ్రాయెల్‌లో బాన్ రాయబారి

హిట్లర్ కాలంలో సైనికాధికారి నియామకం

బాన్, జులై 9—

ఇజ్రాయెల్‌కు పశ్చిమజర్మనీ ప్రథమరాయబారిగా, రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికాధికారిగా పనిచేసిన డాక్టర్ రాల్ఫ్‌పాల్స్ రావడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం అంగీకరించింది.

ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖలో లోగడ బ్రిగేడియర్‌గా పనిచేసిన శ్రీ అషెర్‌బెన్-నథాన్ పశ్చిమ జర్మనీకి తమ రాయబారిగా ఇజ్రాయెల్ ప్రభుత్వం నియమించినందుకు పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ డాక్టర్ హెన్రిక్ లబ్కే తన సమ్మతి తెలిపారు.

హిట్లర్ కాలంలో సైనికాధికారిగా పనిచేసిన వ్యక్తిని పశ్చిమ జర్మనీ నియమించినందుకు ఇజ్రాయెల్‌లో గందరగోళం చెలరేగింది. ముఖ్యంగా ప్రతిపక్షాలవారు వైముఖ్యం చూపుతున్నారు.

డాక్టర్ పాల్స్ (50) విదేశాంగ శాఖలో ఐదుగురేళల వాణిజ్యం విభాగం అధికారిగా పనిచేస్తున్నారు.

కెనడా విమాన ప్రమాదం

52 మంది దుర్మరణం

వాంకోవర్, జులై 9 — 52 మంది ప్రయాణీకులు గల కెనడా పసిఫిక్ ఎయిర్‌లైన్స్ డి సి— 6 విమానం నిన్న కొండ ప్రాంతానికి సైగా ప్రయాణంచేస్తూ నిన్న ఆకాశంలోనే ధ్వంసమైంది.

విమానంలో వున్నవారిలో ఒక్కరుకూడా బ్రతకలేదని, సహాయ కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు చెప్పారు.

ఈ విమానంలో అనేకమంది బాలబాలికలు కూడా కలరట. దొరికినవాటిలో 24 శరీరాలు గుర్తించారు.

ఉత్తర కొరియా ప్రకటన

మాస్కో, జులై 9— దక్షిణ కొరియా గనుక దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి ఆయుధాలను పంపగా చేసిన పక్షంలో, తాముకూడా వియత్‌కాంగ్ దళాలకు ఆయుధ సహాయం చేయగలమని ఉత్తర కొరియా ప్రభుత్వం ప్రకటించింది.

1965 జులై 10 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సరం
ఆషాఢ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : సా॥ 3.54
అనూరాధ : సా॥ 12.07
వర్జ్యం : సా॥ 6.19 నుంచి 8.05 వరకు

1965 జులై 11 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: సా॥ 5.53
జ్యేష్ఠ : సా॥ 2.40
వర్జ్యం: రా॥ 11.36 నుంచి 1.23 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి హెచ్చరిక

శ్రీరిమి ధీర లక్షణమని మనం భావిస్తున్నాము. కాని, దానిని వీరుత్వంకింద మన ప్రత్యర్థి రాజ్యాలు జమకడుతున్నాయి.

సహనం రాజనీతిజ్ఞతకు నిదర్శనమని మనం తలపోస్తున్నాము. కాని, అది శక్తి విహీనతకు చిహ్నమని అని పరిగణిస్తున్నాయి.

హైదరాబాద్‌పై పోలీసు చర్య సందర్భంలోనేమి, గోవా విముక్తి విషయంలోనేమి భారత ప్రభుత్వం ప్రదర్శించిన ఓరిమిని గురించి కొందరు ఇదే విధంగా అపోహపడ్డారు. అలాగే, ఇప్పుడు ఇరుగు పొరుగు రాజ్యాలతో తనకుగల సరిహద్దు వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనవలెనని భారత ప్రభుత్వం చూపుతున్న సహనాన్ని కూడా కొందరు అపార్థం చేసుకుంటున్నారు.

బహుశా మనం పదే పదే ప్రపంచానికి చాటుతున్న అహింసా సిద్ధాంతాన్ని ఆయా రాజ్యాలు సక్రమంగా అవగాహన చేసుకొనక పోవడమే ఇందుకు కారణం కావచ్చు; శత్రువుతో పోరాడడానికి శక్తి లేక, చేతులు ముడుచుకూర్చొనడమే అహింసా సిద్ధాంత సారమని అని అపార్థం చేసుకొనడమే ఇందుకు హేతువై వుండవచ్చు.

అందువల్లనే కాబోలు, బుడతకీచుల దాస్యపాలనలో మ్రగ్గుతున్న గోవాను భారత ప్రభుత్వం బలప్రయోగంతో విముక్తి చేసేసరికి, అహింసా సిద్ధాంతానికి పుట్టినిల్లు ఆయుధ ప్రయోగానికి పూనుకొనడమేమిటని కొన్ని దేశాలు గగ్గోలు పెట్టాయి; ప్రపంచానికి శాంతి సందేశ మిచ్చే జాతి హింసాకాండకు దిగడమేమిటని అని విస్తుపోయాయి.

కాగా, అహింస అంటే దురాక్రమణకు, అన్యాయానికి తలవొగ్గడం కాదని, విదేశీయ దురాక్రమణ ప్రతిఘటనకేమి, స్వదేశంలోని విచ్ఛిన్నకర శక్తుల అణచివేతకేమి బలప్రయోగం అనివార్యమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ మొన్న హైదరాబాద్‌లో చేసిన విశదీకరణ సమయోచితమైనట్టిది; సమర్థనీయమైనట్టిది.

నిజానికి, మనం అనుసరిస్తున్న శాంతియుత,అహింసా విధానానికి రాష్ట్రపతి చేసిన వివరణ కొత్తదికాదు. దురాక్రమణను — హింసను — ప్రతిఘటించకుండా వాటికి లొంగిపోవడమే అహింసా సిద్ధాంతమని ఆ సిద్ధాంత ప్రవక్త గాంధీజీ సయితం చెప్పలేదు. అన్యాయాన్ని — అక్రమాన్ని — ఆత్మశక్తితో ఎదుర్కొనలేకపోయినప్పుడు, వాటికి వేషరతుగా లొంగిపోవడంకంటె హింసతోనైనా వాటిని ప్రతిఘటించడమే సమంజసమని ఆయన స్పష్టంచేశారు.

"కాశ్మీర్‌లో దురాక్రమణ దారులను విగ్గించడానికి ఇండియా ప్రభుత్వం విమాన దాడులను చేయడం సమంజసమేనా?" అని 1947 అక్టోబర్‌లో ఒక అమెరికన్ పత్రికా విలేకరి ప్రార్థనా సమావేశంలో తనను ప్రశ్నించగా, గాంధీజీ చెప్పిన ప్రత్యుత్తర మిది :

"అహింస నాకు ఒక సిద్ధాంతం. కాంగ్రెసు సంస్థకు అది ఒక సిద్ధాంతం కాదు—ఒక విధానం మాత్రమే. విధానాన్ని మార్చుకొనవచ్చుగాని, సిద్ధాంతాన్ని మార్చుకొనడానికి వీలు లేదు. ఆత్మశక్తితో అన్యాయాన్ని ప్రతిఘటించడం సాధ్యం కానప్పుడు, హింసతోనైనా దానిని విరోధించడమే సమంజసం."

సరిగా ఇవే మాటలలో కాకపోయినా, ఇంచుమించు ఇదే భావం వచ్చే మాటలతో కాశ్మీర్‌లో ఇండియా సైనిక జోక్యాన్ని ఆయన గట్టిగా సమర్థించారు.

ఆత్మబలంతో అన్యాయాన్ని ప్రతిఘటించడం ఒక వ్యక్తికి సాధ్యమైనంత సులభంగా ఒక జాతికి సాధ్యం కాదు. దురాశతో—దురాక్రమణేచ్ఛతో—దురహంకారంతో—పరుబల ప్రదర్శనకు ఉద్యమించే దేశాలను కేవలం ఆత్మబలంతో ప్రతిఘటించడం ఆచరణ సాధ్యం కాదు

ఈ నగ్నసత్యాన్ని గుర్తించి వందువల్లనే—ఈ స్థిర సత్యాన్ని పాటించినందువల్లనే—1934లో జరిగిన బొంబాయి కాంగ్రెసు మహాసభలో కాంగ్రెసు లక్ష్యం "అహింసాయుతమైన" విధానాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించడమేనని నిర్వచించవలసిందిగా గాంధీజీ కోరగా, ఆయన కోర్కెను ఆ మహాసభ తిరస్కరించి, "శాంతియుతమైన" విధానాలద్వారా తన లక్ష్యాన్ని సాధించగలవని తీర్మానించింది.

మొన్న హైదరాబాద్ సభలో రాష్ట్రపతి చెప్పినట్టు, ఇరుగుపొరుగు దేశాలతో మనం శాంతినే కోరుతున్నాము; స్నేహాన్నే అర్థిస్తున్నాము; సామరస్యాన్నే అభిలషిస్తున్నాము.

అయితే, మన శాంతి ప్రియత్వాన్ని—సమాధాన సాధనేచ్ఛను—అవి భీరుత్వంగాను, శక్తి విహీనత్వంగాను పరిగణించి, దురాక్రమణకు పూనుకుంటే సైనిక పాటవంతోనే వాటికి మనం సమాధానం చెబుతాము; బలప్రయోగంతోనే ప్రాణప్రదమైన మన స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకుంటాము.

తరుణమేమి ఈ నిశ్చయ సాధనకై మన రక్షణ బలాల పాటవాన్ని పెంపొందించుకొనడంలో అహింసా సిద్ధాంతం మనకు అడ్డుగాదు; రారూడదు కూడా.



"మీకోసమే చూస్తున్నాను"

భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాదవర్గం) కార్యదర్శివర్గం నుంచి శ్రీ భూపేష్‌గుప్తా రాజీనామా చేసినట్టు వార్త

("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్

హోం శాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ఈ నెల 10 వ తేదీన హైదరాబాదు నుంచి కర్నూలు కాకుండా, అర్బుల నుంచి ఆదోని వెడతాడు.

12 వ తేదీన జమ్మలమడుగు, కడప ప్రాంతాలలో పర్యటిస్తాడు. తిరిగి 14 వ తేదీన రాజధాని చేరుకుంటాడు.

పంజాబ్-పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు

శీఘ్రగతిని స్తంభాల నిర్మాణానికి నిర్ణయం

అమృతసర్, జులై 9— పంజాబ్-పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు వెంబడి స్థంభాలను నిర్మించే సంయుక్త కార్యక్రమాన్ని త్వరితగతిని నిర్వహించడానికి మొన్న ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

ఇక్కడికి సమీపాన వాహా సరిహద్దులో కల అట్టారీలో జరిగిన ఉభయ ప్రభుత్వాల సర్వేయర్ల సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొన్నారు.

నదీ ప్రాంతాలలో సరిహద్దు స్థంభాలను నిర్మించే కార్యక్రమం 1963 లో ప్రారంభమైంది. ఇది వచ్చేనెల అఖరునటికి పూర్తి అవుతుందని భావిస్తున్నారు.

మొత్తం 850 మైళ్ళ పొడవున కల సరిహద్దు రేఖ మార్పు చెందిన వివిధ ప్రదేశాలలో ఇంతకు పూర్వం 4 500 స్థంభాలను నెలకొల్పారు.

టేక్ చంద్ కమిటీ సిఫారసులు

పరిశీలించడానికి కొంత వ్యవధికావాలని రాష్ట్రాల అభిప్రాయం

న్యూఢిల్లీ, జులై 9— మధ్యవిసేవం అమలుపై టేక్‌చంద్ కమిటీ సిఫారసులలో గల సాధక బాధకాలను పరిశీలించడానికి మరి కొంత కాలవ్యవధి కావాలని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి.

కమిటీవారి సిఫారసులను అమలుపరచడంలో తమ అభిప్రాయాలను, వత్తిళ్లను తెలియచేయవలసిందిగా రాష్ట్రాలను హోం మంత్రిత్వశాఖవారు కోరారు.

బెంగుళూరులో 23 నుంచి 25 వరకు జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో అహారపరిస్థితిని చర్చించగలరని తెలుస్తున్నది

పంజాబ్ మంత్రివర్గంలో సంపూర్ణ సామరస్యం

తనరాజీప్రయత్నాలఫలితంగా నెలకొన్నట్టు హోం మంత్రి శ్రీ నందా ప్రకటన

అమృతసర్, జులై 9—

పంజాబ్ మంత్రివర్గం సామరస్యంతో, సమైక్యతతో, సుసంఘటితంగా వ్యవహరించాలని, తాను చేసిన ప్రయత్నాలు నూటికి నూరుపాళ్ళు ఫలించాయని హోం మంత్రి శ్రీ నందా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఎవరూ విరోధమయిన వైఖరుణ్ణి చేయదానికిగాని, అసంతృప్తి చెందడానికిగాని అస్కారంలేకుండా తాను తగు ఏర్పాట్లు చేశానని, అందరికీ న్యాయం లభించగలదని శ్రీ నందా అన్నారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసులోని మంత్రివర్గం నకిలీ, ఎ. పి. సి. నకిలీ మధ్యగల విభేదాల పరిష్కారానికై 2 రోజులపాటు చండీఘర్‌లో చర్చలు జరిపిన అనంతరం శ్రీ నందా ఇక్కడకు వచ్చారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంస్థాగత విభాగానికి కూడా ప్రభుత్వంతో కలసి పాల్గొనే తమ పంచుకొనవలసిన గౌరవప్రదమయిన స్థానం ఉండగలదని, ప్రభుత్వ, సంస్థాగత విభాగాలమధ్య సామరస్య సంబంధాలను పెంపొందించడానికై సౌహార్దపూర్వక ప్రాతిపదికన ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన పేర్కొని, ఈ ఉభయ విభాగాలు ఇకముందు సమష్టిగా, సమర్థవంతంగా పని చేయగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సరిహద్దు కేంద్రాల సందర్శన

పంజాబ్, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులో కొన్ని గస్తీ కేంద్రాలను హోం మంత్రి శ్రీ నందా నిన్న సందర్శించారు.

ఈ కేంద్రాలలో కొన్ని పాకిస్తాన్ సరిహద్దుకు 300 గజాల దూరంలో మాత్రమే ఉన్నాయి. అమృతసర్ జిల్లాలో ఉన్న వాహా సరిహద్దు కేంద్రంవద్ద పంజాబ్ సాయుధ పోలీసుదళం, పాకిస్తాన్ రేంజర్స్‌దళం శ్రీ నందాకు గౌరవ వందనం సమర్పించాయి.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, హోం మంత్రి శ్రీ దర్బారా సింగ్ రవాణా మంత్రి శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్ కూడా శ్రీ నందా వెంటవచ్చారు.

పంజాబ్ సరిహద్దు పోలీసుల నైతికస్థాయి సంతృప్తికరంగా ఉంది. సరిహద్దులను రక్షించాలన్న ఉత్సాహం వారిలో పెల్లుబుకుతున్నదని శ్రీ నందా గమనించారు.

చరిత్రాత్మకమైన జలియన్ వాలాబాగ్‌ను, నువర్ణ దేవాలయాన్ని తుర్గామందిరాన్ని కూడా శ్రీ నందా సందర్శించారు.

భారత, రష్యా స్నేహ సంబంధాలు

మాస్కోసభలో శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

మాస్కో, జులై 9—భారత రేడియో సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం మొన్న రాత్రి ఇక్కడ సోవియట్ నాయకులు విందు చేశారు.

శాంతియుత సహజీవనం, అలీన విదానాలపట్ల సోవియట్ నాయకులు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపై కూడా ఇండియా, సోవియట్ యూనియన్‌ల మధ్య ఏకాభిప్రాయం వెల్లడైంది.

ఈ విందును సోవియట్ సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రిణి శ్రీమతి పుర్‌త్సేవా ఏర్పాటుచేశారు. విందును సోవియట్ రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ మెల్నికోవ్, విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ పెరుషిన్, మాస్కోలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ (ఇన్చార్జి) హాజరైనారు.

శ్రీమతి పుర్‌త్సేవా మాట్లాడుతూ, శ్రీమతి ఇందిరాగాంధి గొప్ప అంతర్జాతీయ ప్రజలకు నాయకురాలని, గొప్పదేశమైన మంత్రి అని భారత పుత్రరత్నమైన శ్రీ జవహర్ లాల్ నెహ్రూ కుమార్తె అని ప్రశంసించారు.

శ్రీ పెరుషిన్ మాట్లాడుతూ ఇండియా అనుసరిస్తున్న అలీన విదానాన్ని రష్యా అభినందిస్తున్నదని, వచ్చే అక్టోబర్-అనియన్ మహాసభలో సోవియట్ యూనియన్‌కు స్థానమిచ్చే విషయమై ఇండియా చేస్తున్న కృషి ఫలమనియని చెప్పారు.

ఇండియా,సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహ సంబంధాలు బలపడుతున్నవని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు, శ్రీమతి ఇందిరాగాంధి మంగోలియాకు ప్రయాణమై తూర్పు సైబీరియాలోని ఇర్కుట్స్‌కు వెళ్ళారు.

సంపు పట్యాణ శ్రీ బి. హెచ్. నాగభూషణరావు అధ్యక్షతన ఒక అభ్యర్థనసంఘం కూడా ఏర్పాటైనది.

ఇండియాతో వాణిజ్యం అభివృద్ధిపై ఫ్రాన్సు ఆసక్తి

ఇతోధిక సదుపాయాల కల్పనకు నిశ్చయం

పారిస్, జులై 9—

ఇండియాతో తాను జరుపుతున్న వాణిజ్యంలో సడలింపు విధానాన్ని క్రమేణా అనుసరించడానికి ఫ్రాన్సు సాధ్యమైనన్ని చర్యలు గైకొనగలదని ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వ శాఖ నిన్న ఇక్కడ ప్రకటనలో తెలియజేసింది.

భారతీయ ఉత్పత్తులు ఫ్రెంచి మార్కెట్లో ప్రవేశించడానికి రవాణా వసుపాయాలను మెరుగుపరచడం ఈ సడలింపు విధానంలో ఒక అంశమని పై ప్రకటనలో పేర్కొన్నారు.

గత మే నెలలో ఇక్కడ జరిగిన ఫ్రెంచి భారతీయ ఆర్థిక సంఘం సమావేశం చర్చలను గురించి పై ప్రకటన వెలువడింది.

ఫ్రాన్స్‌లో భారతీయ వస్తువుల అమ్మకాలు పెరగడానికి రెండు దేశాల మధ్య వాణిజ్యం అభివృద్ధిచెందడానికి, భారతీయ వస్త్ర ప్రదర్శనశాలల ఏర్పాటు, భారతీయ వస్తువుల ప్రదర్శనలు ఏర్పాటుచేయడానికి ఫ్రెంచి అధికారులు అనుమతించారు.

ఫ్రెంచి,భారతీయ ఆర్థికాభివృద్ధి సంఘం సమావేశాలు గత మే 26 వ 28 వ తేదీన పారిస్ లో ఇక్కడ జరిగాయి.

వరంగల్ జిల్లా సహకార సదస్సు

హైదరాబాద్, జులై 9— సహకార శాఖామంత్రి శ్రీ కోట రామస్వామి, ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న వరంగల్ జిల్లా సహకార సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు.

హైదరాబాద్ కేంద్రసహకార సంఘం అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ అన్వారి మాధవరావు కూడా సదస్సులో పాల్గొంటారు.

ఈ సందర్భంగా కావలసిన ఏర్పాటు చేస్తారు. హైదరాబాదు కేంద్ర సహకార సంఘం కార్యాలయం

సన్‌ఎట్ లూమియర్ ప్రదర్శన

త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, జులై 9—న్యూఢిల్లీ ఎర్రకోటలో ప్రవేశిస్తూన్నవి "సన్ ఎట్ లూమియర్" ప్రదర్శన గోల్కొండ కోటవద్ద కూడా త్వరలో ప్రారంభిస్తారు. ఈ విషయాన్ని సమాచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ టి రామచంద్రరావు నిన్న వెల్లడించారు.

10 వ శతాబ్దం నుంచి వజ్రాల వ్యాపారానికి గోల్కొండ కోట ప్రసిద్ధిగాంచింది. 1678 వ సంవత్సరంలో ఔరంగజేబు గోల్కొండ కోటను కొల్లగొట్టాడు.

కుతుబ్‌షాహీ పరిపాలకుల భవనాలు, శతాబ్దాలలో నిర్మించగల రాతికోట గోడలు, తొమ్మిది ప్రవేశ ద్వారాలు గల గోల్కొండ కోట "సన్ ఎట్ లూమియర్" ప్రదర్శనకు అన్ని విధాల యోగ్యమైన ప్రదేశం.

తనను డిజైన్ చేస్తూ పాల్టాట్‌లోని గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ జారీచేసిన ఉత్తరువులో ఒక జూనియర్ బి. కాం. విద్యార్థి దాఖలుచేసిన రిట్ పిటిషన్ ఆమోదిస్తూ జులై 8 వ తేదీన కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. మాథ్యూ తీర్పునిచ్చినట్టు ఎర్నాకులం వార్త.

ఎలక్షన్ ట్రిబ్యునల్

(1 వ పేజీ తరువాయి)

సాక్ష్యం ఇవ్వలేదని, పిటిషనర్‌కూడా సాక్ష్యం ఇవ్వలేదని న్యాయమూర్తి పేర్కొని,ఈ సందర్భంలో మొదటి ప్రతివాది న్యాయవాది శ్రీ వి. గోపాలకృష్ణమూర్తి వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని ఉదహరించారు.

పిటిషనర్ కాని రెండవ ప్రతివాది శ్రీ జాగర్లమూడి చంద్రమౌళికాని బోనెక్కి సాక్ష్యం ఇవ్వనందున ట్రిబ్యునల్ వారినట్ల వ్యతిరేకాభిప్రాయాన్ని ఏర్పరచుకొనడం పూర్తిగా సమర్థనీయం కాగలదని న్యాయవాది శ్రీ గోపాలకృష్ణమూర్తి వాదించారని, శ్రీ చంద్రమౌళి క్రాస్ ఎగ్జామినేషన్‌కు రావటం జరిగితే తాను వ్యక్తంచేసిన ఈ తప్పుకు కేనువ్యవహారం బైటపడిపోగలదని వారు భయపడుతున్నట్లు కూడా న్యాయవాది వాదించారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

శ్రీ చంద్రమౌళి సాక్ష్యం ఇస్తే అది చక్కటి ఎత్తుడు వాదంగా ఉండేదని, పిటిషనర్‌కూడా బోనులో సాక్ష్యం ఇవ్వడానికి వాలేదని, క్రాస్ పరీక్షను ఎదుర్కొనడానికి అయన ఎందుకు వెనుదీశారో తనకు అర్థం కావడంలేదని, అయన కేవలం నడెల్లలోనే ఉండడం టి. డి. పి. అభిప్రాయం అయినట్లు తెలిసివుండడం నిజమైతే అయిన చాలా ఉత్తమమైన సాక్ష్యాన్ని ఇవ్వగలిగి ఉండేవారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ఎన్నికల పత్రికలను శంకించడం జరిగిన ఎన్నికల పిటిషన్ విచారణ సందర్భంలో చాలా శీఘ్రమైన పరిశీలన జరగడం అత్యవసరమని, విచారణ నిర్వహణ విధానం పార్టీల ఇష్టాలపై ఆధారపడడం సరికాదని, అసెంబ్లీ నియోజకవర్గాలకు పూర్తిగా ఎన్నికల రంగంనుంచి వ్యక్తిగతపై తప్పించి పోడుల రాజకీయ హక్కులను సరిచేయడం ట్రిబ్యునల్ బాధ్యత అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం అన్నది ప్రజాస్వామిక్య ప్రభుత్వ వ్యవస్థకు పునాది వంటిదని, ఏ వ్యక్తి తరపున జరిగిన ఎన్నికల ప్రచారమైనా నిబంధనలకు విరుద్ధంగా వుండేగాని, న్యాయబద్ధం కాకుండాకాని, జరిగి వుంటే ఆ వ్యక్తి యెన్నికలలో విజయానికి గాని, విజయంవల్ల వచ్చే పదవులకుగాని అర్హుడు కాదన్న ఉద్దేశంతో న్యాయమూర్తి తన తీర్పును ప్రారంభించారు. సంపూర్ణ ప్రజాస్వామ్య వ్యవస్థా నిర్మాణానికి శ్రీవిసి చేస్తున్న మన దేశం ఉన్న ప్రస్తుతదశలో నిరంగానైనా ఎన్నికల పవిత్రత కాపాడుకొనడం మన విధి కావాలని, అలా జరిగినప్పుడే ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం నడలిపోకుండా ఉండడానికి పాటుకాలం కలగగలుగుదని న్యాయమూర్తి వివరించారు.

మొదటి ప్రతివాది తరపున తేనుకొన్న న్యాయవాదులు శ్రీ వి. గోపాలకృష్ణమూర్తి, శ్రీ బాలముకుందరెడ్డి, శ్రీ కె. వి. రమణారెడ్డి హాజరైనారు.

రెండవ ప్రతివాది శ్రీ చంద్రమౌళి తరపున న్యాయవాది శ్రీ వి. రామకృష్ణ హాజరైనారు.

పిటిషనర్ శ్రీ సి.హెచ్. సుబ్బారావు తరపున న్యాయవాదులు శ్రీ పి. లింగయ్య చౌదరి, శ్రీ పి. ఎం. చౌదరి, శ్రీ ఎం. చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు.

పొగాకు పరిశ్రమల కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్

ఈ నెల నుంచి అమలు

హైదరాబాద్, జులై 9— పొగాకు పరిశ్రమలో పనిచేస్తున్న దాదాపు లక్షమంది కార్మికులకు గత నెల 30 వ తేదీ నుంచి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కలుగజేశారు.

పొగాకు పరిశ్రమ ఒక ఋతువులో మాత్రమే ఉండేది కనుక, దీనిలోని కార్మికులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

ఈ ఏర్పాటు కారణంగా, ఋతువులో 140 రోజులపనిచేసే ప్రతివారికి వంతర్సరం మొత్తంమీద 240 రోజులు పనిచేసినట్టుగా లెక్కించి, ప్రావిడెంట్ ఫండు యిస్తారు.

పొగాకు పరిశ్రమలోని కార్మికులలో మూడు వంతులవారికి ఈ పద్ధతివల్ల లాభిస్తుందని తెలుస్తున్నది.

నాగభూమిలో వెలకొన్న ప్రశాంత పరిస్థితి

శాంతిచర్చలు సాధించిన ఘన విజయమని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అభిభాషణ

కలకత్తా, జులై 9—

నాగభూమిలో శాంతిసాధనకై చర్చలు ప్రారంభమైన తరువాత గడచిన 10 నెలలలోనూ ఈ ప్రాంతంలో శాంతియుత పరిస్థితులు నెలకొనడం మన ప్రయత్నాలకు పెద్ద విజయమనే చెప్పవలసి వుంటుందని నాగ శాంతిసంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ నారాయణ్ అన్నారు.

నిన్న ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ విలేకరులతో మాట్లాడుతూ, నాగ సమస్యా పరిష్కారం విషయంలో కొన్ని సందర్భాలలో కలవిపిస్తున్న తొందరపాటుతనాన్ని తగినంత కారణం ఏదీ తమకు కన్పించడంలేదని అన్నారు.

ఈ సమస్యా పరిష్కారానికై 17 సంవత్సరాలుగా జరిగిన ప్రయత్నాలు సఫలమైనవన్న విషయాన్ని, గత పదేళ్ళలో హింసాకాండలు చెప్పుకోదగిన విధంగా తగ్గిపోయిందని శ్రీజయప్రకాశ్ పేర్కొన్నారు. శాంతి చర్చలు గత పది నెలలుగా మాత్రమే సాగుతున్నాయని, గత పదేళ్ళలో ఈ ప్రాంతంలో శాంతి నెలకొన్నదికూడా ఈ పదినెలలోనేనని, ఈ విజయం అల్పమయినదేమీ కాదని ఆయన అన్నారు.

నాగభూమి వ్యవహారాలను చూసే బాధ్యతను కేంద్ర హోం శాఖకు అప్పగించడం పిదేశాంగ శాఖ క్రిందనే వుండడంపై జరుగుతున్న సమస్యలను శ్రీ జయప్రకాశ్ ప్రస్తావించిదానికి ఒక ప్రబల కారణం వుందని అన్నారు.

ప్రస్తుత స్థితిలో ఇటువంటి మార్పు ఏదైనా జరిగితే శాంతిచర్చలపై దాని వల్ల వ్యతిరేక ప్రభావం వుండవచ్చునని వైశాఖపట్నంలో ఏ మార్పునైన భారత ప్రభుత్వం ఏకపక్షంగా చేయగలదని, నాగభూమిలో ముఖ్యమంత్రి శ్రీ షిలూ అవో నాయకత్వాన గల అధికారపక్షంకూడా ఈ మార్పును అంగీకరించవచ్చని వుంటుందని శ్రీ నారాయణ్ వివరించారు.

నాగభూమిలో ఎన్నికలద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిణామానికి దారితీసిన ఒప్పందంలోని ప్రధానాంశాలలో ఇది ఒకటని కూడా ఆయన వివరించారు.

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న స్వయంపాలనను ఆయన ప్రస్తావించి ఈ సంఘటనల విషయాన్ని చెదిమా తర్వలలో తాము ప్రస్తావించగా, వీటికి తమ బాధ్యతలేదని నాగ ఆజాతవర్గం ప్రతినిధులు వివరించినట్టు పేర్కొన్నారు.

ఈ సంఘటనల సమస్యను నాగభూమి సమస్యలో అంతర్భాగ సమస్యగానాని, లేక వేరి సమస్యగానాని భావించవచ్చని, అయితే ప్రస్తుతం ఈ రెండు విధానాలలో దేనినీ అమలుపరించడం జరుగుతున్నట్టు లేదని శ్రీ జయప్రకాశ్ వివరించారు

మంత్రుల పర్యటన

శ్రీ తోట రామస్వామి

హైదరాబాద్, జులై 9—

సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఈ నెల 10 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు కర్నూలుజిల్లాలో ఆ క్రింది విధంగా పర్యటిస్తారు.

ఈ నెల 10 వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు విజయవాడనుంచి ఉయ్యూరు వెడతారు, అదే రోజు మధ్యాహ్నం కంకిపాడు వచ్చి, రాత్రికి విజయవాడ చేరుకుంటారు.

11 వ తేదీ ఉదయం విజయవాడ నుంచి గన్నవరం వెడతారు. అక్కడ నుంచి సాయంత్రం బయలుదేరి నూజివీడు వెడతారు. రాత్రికి నూజివీడులో బసచేస్తారు.

12 వ తేదీ ఉదయం నూజివీడునుంచి తిరువూరు వెడతారు. ఆ సాయంత్రం తిరువూరు నుంచి చిన్నవంపేట వెళ్ళి రాత్రికి నూజివీడు తిరిగి వస్తారు.

13 వ తేదీ ఉదయం మైలవరం వెడతారు. అ మధ్యాహ్నం మూడు గంటలకు నందిగామ వెడతారు. రాత్రికి నందిగామనుండి బెజవాడ వస్తారు. బెజవాడ నుంచి అదేరాత్రి ఎనిమిది గంటలకు నిడుదవోలుకు తిరిగి వెడతారు.

కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ డి. ఎస్. రాజు పర్యటన

కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్ రాజు ఈ నెల 19 వ తేదీ సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ విమానంలో వస్తారు. 20 వ తేదీ హైదరాబాద్‌లో ఉంటారు. 21 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు విజయవాడ వస్తారు. లోకనం చేసినతర్వాత సాయంత్రం విజయవాడనుంచి బయలుదేరి శ్రీశైలేశ్వరం మీదుగా రాజమండ్రి కారులో వెడతారు.

22 వ తేదీనుంచి 31 వ తేదీ వరకు రాజమండ్రిలో వుంటారు. 31 వ తేదీన శాఖ మంత్రి నుంచి హోం మంత్రి ఢిల్లీలో మీటింగులో విజయవాడ వస్తారు. అ రాత్రి విజయవాడ నుంచి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీ వెడతారు.

శ్రీ ఏ. బలరామరెడ్డి

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి ఈ నెల 12వ తేదీన హైదరాబాదునుంచి రామారెడ్డి వెడతారు. అక్కడ వంటాయితీ సమితి సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం కామారెడ్డి నుంచి బిదాబాదు రహదారి బంగాలో జరుగు జిల్లాల్లో వంటాయితీ సమితి సమావేశంలో పాల్గొంటారు. తర్వాత గాంధీ గంజ్ మార్కెట్టు కమిటీవద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

13వ తేదీన అర్మూరు, బోధన్ వంటాయితీ సమితుల సమావేశంలో పాల్గొంటారు. తరువాత గత్రూరులోని వ్యవసాయ క్షేత్రం పరిశీలిస్తారు.

14వ తేదీన జాన్పాకపల్లిలోని ప్రభుత్వ క్షేత్రం పరిశీలిస్తారు. అదేరోజు బన్సువాడా, ఎల్లారెడ్డి వంటాయితీ సమితుల సమావేశాలలో పాల్గొంటారు, అ రాత్రికే హైదరాబాద్ చేరుకుంటారు.

శ్రీమతి సదాలక్ష్మి

పాడిమరి వంటేమ శాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఈ నెల 11 వ తేదీన హైదరాబాదు నుంచి బయ్యారంలో వెడతారు. తదనంతరం కొత్తగూడెంలో జరుగు ఏ. ఎస్. టి. వారుల సమావేశంలో పాల్గొంటారు. తిరిగి 12 వ తేదీన రాజధానికి వస్తారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్ నుంచి కొత్తగూడెం ప్రత్యేక రైలులో వెడతారు. అ మరుసటిరోజు రాష్ట్రపతి నూతన పంచాయతీ ప్రారంభించే ఉత్సవంలో పాల్గొంటారు.

తర్వాత రాష్ట్రపతి వెంట కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం థర్మల్ పవరు కేంద్రాలను సందర్శిస్తారు. అదే రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

తూర్పు గోదావరి జిల్లాలో రాష్ట్ర రాజకీయ మహాసభ

హైదరాబాద్, జులై 9— రాష్ట్ర స్థాయి రాజకీయ మహాసభ త్వరలో తూర్పుగోదావరి జిల్లాలో జరగనున్నది.

నిన్నరాత్రి గిద్దలూరులో కర్నూలు జిల్లా రాజకీయ మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

అవినీతి నిర్మూలనకు అఖండిత దీక్ష

అవసరమని బందరు సభలో వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూలై 9— అవినీతి నిర్మూలనకు ప్రజలు అఖండిత దీక్ష వహించవలెనని స్థానిక భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన మొన్న జరిగిన గోష్ఠిలో ప్రముఖులు పిలుపునిచ్చారు.

కృష్ణాజిల్లా పౌర సరఫరాల కార్యాలయ భవనంలో జరిగిన ఈ గోష్ఠికి రాష్ట్రస్థాయి కార్యదర్శి శ్రీ పూకరణం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అవినీతి ప్రతి రంగంలోను ఉన్నదని, దాని నిర్మూలనకే సంయుక్త సదాచార సమితులు ఏర్పడినవని, ముఖ్యంగా ప్రజాక్షేత్రంలో పనిచేసే ప్రతి ఒక్కడు దీని నిర్మూలనకు సహకరించవలెనని, అకాశరామన్న ఉత్తరాలలోని అక్రోశాలను పరిశీలించడం కష్టసాధ్యమని, ప్రతి ఒక్కడు ధైర్యంగా తాను చూచిన సంఘటనను సాక్ష్యాలతో సహా సేకరించి వంతకంతో పిర్యాదులు పంపి తోడ్పడవలెనని అభిప్రాయపడినారు.

తొలుత భారత్ సేవక్ సమాజ్ చైర్మన్ శ్రీ శింగిపెట్టి శ్రీధరం స్వాగతం చెబుతూ దేశంలో వేళ్లూని పాతుకుపోయిన అవినీతి నిర్మూలనకు సంయుక్త సదాచార సమితి నిరంతర కృషి సలుపవలెనని, అందుకు అందరి సహకారం అవశ్యకమని వివరించారు. కార్యదర్శి శ్రీ ఆర్.కె. మాధవ్ భారత్ సేవక్ సమాజ్ తరపున నివేదిక సమర్పిస్తూ సినిమా, రేడియో ద్వారా, కరపత్రాల ద్వారా, అవినీతి నిర్మూలన వారోత్సవాల ద్వారా ప్రచారం అవసరమని కోరారు.

శ్రీయుతులు డాక్టర్ దాలిపర్తి సుబ్బారావు, పాలవర్తి సీతారామారావు, నిన్నకోట వెంకటేశ్వరరావు, అంకపల్లి వెంకటనూయ్య విన్నకోట దర్మారావు, యల్లంగారి వెంకటరావు ప్రభృతులు గోష్ఠిలో వివిధ అంశాలపై తమ సలహాలను అందజేశారు.

గుడివాడలో 61 మంది జూదరులు, వ్యభిచారిణుల పట్టివేత

బందరు, జూలై 9— గుడివాడలో జూదం వ్యభిచార గృహాలపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. మాధవరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె రాజమోహనరావు ఇటీవల తరిగి తరిగి దాడులు సాగించిన ఫలితంగా ఆ నేరాలు కొంతవరకు అదుపులోకి వచ్చాయి. ఈ వారంలో 41 మంది వ్యభిచారులను, 20 జూదరులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. అడిషనల్ సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. కృష్ణేశ్వరరావు ఆ కేసులు విచారించి వ్యభిచారులకు 15 నుంచి 25 రూపాయలవరకు, జూదరులకు 10 నుంచి 15 రూపాయల వరకు జరిమానాలు విధించారు.

మహబూబ్‌నగర్‌కు హోమ్ మంత్రి రాక

మహబూబ్‌నగర్, జూలై 9— హోంశాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ గత వర్షాలు కేడేన ఇక్కడకు వచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. అవస్థి, పోలీసు సూపరింటెండెంట్, పార్లమెంటు సభ్యులు శ్రీ వి హనుమంతరావు, ముదిపల్ చైర్మన్ శ్రీ సత్తూరు రంగయ్య, జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ రామచంద్రరావు, వాళ్ళ బోర్డు సభ్యులు శ్రీయుతులు అబ్దుల్ గని, అబ్దుల్ కయూం మున్నగు పెద్దలు అధికార, అనధికార ప్రముఖులు పోలీసు అతిథి గృహం వద్ద శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌కు స్వాగతమిచ్చారు.

జిల్లాలోని పరిస్థితులను గురించి జిల్లా కలెక్టరుతో హోం మంత్రి చర్చలు జరిపారు. రోడ్లపై పిటి వంతెనను వేస్తున్న కారణంగా శ్రీ అహ్మద్ అలీఖాన్ కారు రోడ్లను చుట్టి తిరిగి రావలసివచ్చింది.

ఈ విషయమై మాట్లాడుతూ, ప్రజా కార్యక్రమాలకు అవసరమైతే ఎంతదూరమైనా చుట్టు తిరిగి రావడానికి తాను సిద్ధమని శ్రీ అలీఖాన్ అన్నారు.

అయితే ఉత్కృష్ట పారిశ్రామిక నిర్మాణానికి విశాఖపట్టణం అన్నివిధాలా అనువైనదని ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం నివేదిక సమర్పించిన శ్రీ అలీఖాన్ తన హర్షాన్ని ప్రకటించారు. విశాఖపట్టణానికి ఉజ్జ్వల భవిష్యత్తు కలదని, త్వరలోనే నిజామాబాదులో గొప్ప పారిశ్రామిక కేంద్రంగా విశాఖపట్టణం రూపొందగలదని ఆయన పేర్కొన్నారు.

తదనంతరం, స్థానిక జమియా మసీదులో జరిగిన మహమ్మద్ ప్రవక్త జన్మోత్సవ వేడుకలలో హోం మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ పాల్గొన్నారు.

గబ్బిలమండి సిటీ పారుదల పథకం

రు. 11 లక్షలతో మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, జూలై 9— గుర్రపుమంది సిటీ పారుదల పథకానికి ఈ సంవత్సరం రు. 11 లక్షలు కేటాయించారని, పియు ఎంజీనీరు పాలు కీడలు రాగానే జిల్లా కలెక్టర్ అధ్యక్షులు శ్రీ జగం కొండలరావు ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి మొన్న హైదరాబాద్ వచ్చినప్పుడు విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ భగవాన్ సహాయ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు స్వాగత మిచ్చినప్పటి చిత్రం. శ్రీ శాస్త్రితోపాటు ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా చిత్రంలో వున్నారు

మాట పొరపాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గిద్దలూరు, జూలై 9— కర్నూలు జిల్లా గిద్దలూరు మహాసభలో నిన్న అధ్యక్ష వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విన్న ఒక సందర్భంలో "కమ్యూనిస్టులు" అనబోయి పొరపాటున "కాంగ్రెసువాదులు" అనడంతో సభలోవారంతా విరగబడి నవ్వారు.

కమ్యూనిస్టు పార్టీలోని అతివాదులు, మితవాదులు తమలోతాము కుమ్ములాడుకుంటున్నారని అనడానికి బదులు కాంగ్రెస్‌లోని అతి, మిత వాదులని ముఖ్యమంత్రి పొరపాటున అనడంతో ఇది జరిగింది.

దానితో ముఖ్యమంత్రి తన మాట పొరపాటును సవరించుకున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఐకమత్యం విషయంలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన సలహాను పార్టీ కార్యకర్తలంతా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

కాకినాడలో ఘోర అగ్నిప్రమాదం

అయిదుగురు మృతి, 200 గృహాలు దగ్ధం

కాకినాడ జూలై 9— నిన్న మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఇక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో అయిదుగురు మృతి చెందారు. రెండవ గాయపడ్డారు. సుమారు రెండు వందల గృహాలు ధగ్ధమయ్యాయి.

ఒక గృహిణి భర్తతో కలహించి ఆత్మహత్య చేసుకోవలెనే ఉద్దేశంతో కిరసనాయిల్ పోసుకొని నిప్పు అంటించుకొన్నదని, ఆ నిప్పు అమె గృహానికి కూడా అంటుకొని వ్యాపించినదని తెలియవచ్చింది. ప్రాణికి పేట రంగంపేట కోట కాపీలలోని సుమారు రెండువందల ఇండ్లు పరకామణికి అయాయి. స్థానిక అగ్నిమాపక దళంవారు సాయుధ పోలీసుల సాయంతం అయిదు గంటల వరకు కృషిచేసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ దుర్ఘటనకు కారణమైన స్త్రీతో సహా పట్టు కాలిన మరొకందరిని ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మొసలికంటి తిరుమలరావు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. వి. పి. వి. సత్యనారాయణ, కలెక్టర్ శ్రీ అర్తుల్లా వయీద్, కాపు సభ్యులు శ్రీ దంటు భాస్కరరావు, శ్రీ రావు భాస్కర్, వంతం పద్మనాభం డి. ఎస్. పి. శ్రీ ఎ. కె. రెడ్డి, తదితరు అదికారు. అనదికార్లు హుటాహుటిన ఆ ప్రదేశానికి వెళ్ళి అగ్నిబాధితులను పరామర్శించారు.

నిలువ నీడ లేకుండపోయి, నిర్వాసితులయిన అగ్ని బాధితులకు మూడు రోజుల పాటు ఆహారం, ఇంటికి రు. 50 ల వత్తర సహాయక చర్య కింద కలెక్టర్ ప్రకటించారు. స్థానిక రోటరీ క్లబ్, ఎన్. ఆర్. ఎం. టి. సిబ్బంది కూరగాయల వర్తకుల సంఘం తదితర ప్రజా సంస్థలు, పుర ప్రముఖులు స్వచ్ఛందంగా అగ్ని బాధితులను ఆదుకొన్నారు. జిల్లా పరిషత్ రెండువేల రూపాయల మంజూరు చేసింది.

తమిళనాడు ప్రజానీతిపక్షపార్టీ కార్యదర్శి మోపేరం జూలై 10, 11 తేదీలలో జరుగుతుందని కోయంబత్తూరువార్త.

యలేశ్వరం వద్ద దొరికిన అస్థిపంజరాలు

కృష్ణ వరదలపాలైనట్లు పెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 9— రాయలసీమ ప్రాంతంలో రంగారెడ్డి, నల్గొండ స్థితిలో నాగార్జునసాగర్‌వద్ద యలేశ్వరం ప్రాంతాలలో 1961 లో వ్రాలనేవ రెండు అస్థిపంజరాలు వరదపాలై కొట్టుకొని పోయాయి.

నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్రపురావస్తు శాఖ సలహా మండలి సమావేశంలో ఈ విషయం వెల్లడైనది.

ఈ అస్థి పంజరాలు, యోగాభ్యాసం వల్ల సిద్ధించిన శక్తితో రసాయనాలతో బ్రహ్మానందాన్ని తెలిపే ప్రాణాలను వదలే పద్ధతి వాడులైన యోగులకు చెందినవై వుండవచ్చునని భావించబడుతున్నది.

ఈ అస్థి పంజరాలు త్రేతాకాలలో బ్రతుకగానే వాటిని భద్రమైన స్థానానికి కదలించే విషయంపై అప్పుడు విజయవాడ వచ్చిన జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారిని పురాతత్వశాఖ సూపరింటెండెంటు సంప్రదించగా ఈ అస్థిపంజరాలను మట్టుకొనవద్దని శ్రీ శంకరాచార్యులవారు సలహా ఇచ్చారు. వీటిని ఏం చెయ్యడం అన్న మీమాంసలో పురాతత్వశాఖ ఉండగా కృష్ణ వరదలలో ఈ అస్థి పంజరాలు కొట్టుకొనిపోవడంతో ఈ సమస్య పరిష్కారమైనది.

నాగార్జునసాగర్ జలాశయం కింద ఈయేశ్వరం ప్రాంతం వచ్చే ప్రిర్ నుంచి మునిగిపోగలదని, అప్పటి పురావస్తు సంపదను బైటికి తీయడం, సురక్షిత ప్రాంతాలకు చేర్చడం సంతృప్తికరంగా మగినివదని పురాతత్వ శాఖ డైరెక్టర్ శ్రీ మహమద్ అబ్దుల్ షహీద్‌ఖాన్ సలహా సంఘ సమావేశంలో వెల్లడించారు.

తాడేపల్లిగూడెం తంతి తపాలా ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్

తాడేపల్లిగూడెం, జూలై 9— తాడేపల్లిగూడెం కేబుల్ పోస్టు మాస్టర్ శ్రీ కె. జగన్నాథరావు, టి. ఈశ్వరరావులు స్థానిక తంతి తపాలా శాఖ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయినట్లు వార్త.

"శ్రీశైలం ప్రాజెక్టును అడ్డగల శక్తి ఏదీలేదు"

కర్నూలు జిల్లా కాంగ్రెస్ రాజకీయ మహాసభలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

పార్టీలో ఐక్యత అత్యవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గిద్దలూరు, జూలై 9—

శ్రీశైలం హైదరాబాద్ ప్రాజెక్టు నిర్మాణానికి అవరోధాలు కల్పించగలశక్తి ప్రపంచంలో ఏదీ లేదని కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ కర్నూలు జిల్లా రాజకీయ మహాసభలకు ప్రారంభోత్సవంచేస్తూ ఉద్ఘాటించారు.

ఈ ప్రాజెక్టును అటంకాలు కల్పించడానికి ఎవరైనా సాహసించడం జరిగితే శ్రీ శైలం మల్లికార్జునస్వామివారే వారిని తరకరిగా శిక్షించగలరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యక్తీయ సహకారం కల్పించడం జరిగితే శ్రీ శైలం మల్లికార్జునస్వామివారే వారిని తరకరిగా శిక్షించగలరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యక్తీయ సహకారం కల్పించడానికి ముందు మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు ఏ విధంగా అభ్యంతరాలను లేవదీసింది, తాను సహకారం ఈ విషయంలో చేసిన వివరణల ఫలితంగా ఆయన ఈ అభ్యంతరాలను ఏ విధంగా ఉపసంహరించి శంకుస్థాపన జరపడానికి పూనుకున్నది శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

మహారాష్ట్ర కాంగ్రెస్‌లో చక్కటి ఐకమత్యం నెలకొన్నందుకు శ్రీ సంజీవరెడ్డి సంతృప్తిని ప్రకటించి రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు చెందిన కాంగ్రెసువాదులు ఈ మహాసభకు వచ్చి, ఉత్సాహంతో పాల్గొనడమే ఈ ఐక్యతకు కార్యాచరణం కల్పిస్తున్నదని అన్నారు. రాష్ట్రకాంగ్రెసు వాదులలో సంపూర్ణమైన ఐకమత్యం ఉంటే తమకు మరింతబలం చేకూరి రాష్ట్రప్రయోజనాలను సాధించడానికి ఎక్కువ అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

మన రాష్ట్రంలో మహాజనపద అపారంగా ఉన్నందువల్ల పారిశ్రామికాభివృద్ధి ఉజ్వలంగా ఉండగలదని ఆయన పేర్కొని, పారిశ్రామికాభివృద్ధి విషయంలో మన సంకల్పాన్ని కలలను సఫలం చేసుకోవడానికై అందరూ సహకరించి కృషి చేయాలని ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

ఈ రాజకీయ మహాసభలకు అధ్యక్షత వహించిన సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులంతా ఒకే తాటిపై నడవ ఐకమత్యం విషయంలో ఇతర రాష్ట్రాలవారికి అదర్శప్రాయులు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర కాంగ్రెస్‌లోని వివిధ వర్గాల మధ్య ఐకమత్యాన్ని పునరుద్ధరించడానికి ఈ మహాసభ దారితీయాలని మాజీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తన స్వాగతోపన్యాసంలో చేసిన విజ్ఞప్తిని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావించి, ఈ విభేదాలకు ఎవరు కారణమైనా వీటిని పాత విషయాలుగా అందరూ మరచిపోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల మధ్య సామరస్య వాతావరణాలను పెంపొందించిన ఘనత శ్రీ సంజీవరెడ్డిదని, మన కాంగ్రెసు వాదులు సమర్థులు, నిజాయితీపరులు, అని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

మన కు మహాజనపద కొరతలేదని, పైగా అత్యధిక సమర్థుడైన వండిపెడ్డిగారి నాయకత్వం ఉన్నదని, అందువల్ల ఈ రెండింటినీ వినియోగించుకొని రాష్ట్రాభివృద్ధికి సాధించడానికై చేతులుకలిపి కాంగ్రెసువాదులు కృషిచేయడం అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ వర్గాలు మరింత పటిష్టం చేయవలసిన అవసరతను శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరిస్తూ, దేశాన్ని సమంగతంగా అభివృద్ధికి, త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాధించడానికై ఇవి అవసరమని అన్నారు.

రాష్ట్ర ప్రణాళికలో మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో 770 కోట్లు ఖర్చుతో అభివృద్ధి పథకాలను తయారు చేయగలమని పైగా ఇవి రంగంలో కూడా మరో ఇంత పెట్టుబడి పెట్టగలుగుతుందని, కాంగ్రెసు వాదులలో ఐక్యత లేకపోతే బృహత్తర కార్యక్రమాలను అమలుచేయడం కష్టం కాగలదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్న రాష్ట్ర సమస్యలను ముఖ్యమంత్రి ప్రస్తావించి ప్రభుత్వం పరిశీలించినదని అన్నారు. రైతులకు పట్టిడి వడ్డీ పైనైనా ఈ క్రిమి సంహారకాలను రాష్ట్రాలు ఉచితం చేయడానికైనా కనీసం కేంద్రం తోడ్పడాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఎరువుల పంపిణీలో జాప్యం

శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య విమర్శ

తిరువూరు, జూలై 9—

రసాయనిక ఎరువుల అక్రమ పథకం క్రింద ఈ సంవత్సరానికి మంజూరు చేయబడిన కృష్ణా జిల్లాలోని సమితులకు ఇంతవరకు కేటాయింపులు జరుగలేదని శాసనసభ్యులు శ్రీ పేట బాపయ్య నేడిక్కడ దొడ్డ ప్రకటనలో విమర్శించారు.

ఇదివరలో ఈ స్కీము మే నెలలోనే మంజూరయి, జూన్ నెలలో సమితులకు కేటాయింపులు జరిగేవని, దమ్ములలోను, నాట్లలోను ఆ ఎరువుల వాడకానికి అవకాశం వుండేదని, అయితే, ఈ సంవత్సరం వర్షాలతోపాటు ప్రభుత్వం రసాయనిక ఎరువుల సరఫరా కూడ వెనుకబడినదని, అయన విమర్శించారు.

కృష్ణాజిల్లా రైతాంగానికి సంప్రదాయంగా ఎరువుల సరఫరా జరగగలదని, నందిగామ, చేవుకు ఎరువుల వచ్చాయని, మద్రాసు బొంబాయి పట్టణాలనుంచి ఎరువుల రవాణా అవుతున్నదని జిల్లా వ్యవసాయ శాఖాధికారి చెప్పారని, ఆ సమాచారం ఆశాజనకంగానే వున్నా ఆ ఎరువుల చిరునామాలు తీసుకొనబడి ఈ పథకం కింద సమితులకు కేటాయింపుకు జరిగి, రైతులకు అందుబాటులోకి వచ్చేవ్యవస్థకి ఎంతకాలం పడుతుందో అంచనా వేయడం అసాధ్యమని తమ ప్రకటనలో శ్రీ బాపయ్య పేర్కొన్నారు.

అసలే నట్టు జన్యంగా ప్రాముఖ్యమైన ఈ సంవత్సరం సకాలంలో ఎరువుల అందించకపోతే పంట దెబ్బతినిపోతుందని, కార్యనిర్వాహక వైఫల్యం వల్ల ఎరువుల సరఫరా ఆలస్యమైతే మానవలసిన బాధ్యత ప్రభుత్వాధికారులపైనే వున్నదని శ్రీ బాపయ్య పక్షపంచేశారు.

ఎరువుల దొంగరవాణా పట్టివేత

కొయ్యూరుగూడెం, జూలై 9— గోపాలపురం సమితి పిశేశ్వరపురం గ్రామం నుంచి రాజమండ్రికి 88 బస్తాల రసాయనిక ఎరువులు విన్న దొంగ రవాణా జరుగుతుండగా గోపాలపురం వ్యవసాయ విస్తరణాధికారి మల్లయ్య పట్టుకొని బందరుకు అటవీశాఖ తిప్పాదిరసరఫరాకు తెలియపరిచారు.

ఖమ్మంలో సిమెంట్ కొరత

ఖమ్మం జూలై 9— ఇటీవల ఇక్కడ సిమెంట్ కొంత సరఫరాలు పెరిగాయి. ప్రతి రోజూ వారి చిన్న సిమెంటు పైకప్పు నిర్మాణం పనులు సాగుతున్నాయి. సిమెంట్ కొరకు గగనమయిపోవడంతో పని ప్రజా పేరు కాలాలు కాలుడుతున్నాయి. సిమెంట్ కోసం పెట్టుకున్న అర్జీలు నెలలకొలది విలువ పుట్టుకున్నాయి.

గిద్దలూరులో ఖాదీప్రదర్శనం

శ్రీ పట్టాభిరామారావుచే ప్రారంభోత్సవం

గిద్దలూరు, జూలై 9— కర్నూలుజిల్లా రాజకీయమహాసభలు, జిల్లా సంధ్యాతీ సమ్మేళనాల సందర్భంలో ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డువారు నిర్వహించిన ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనానికి మాజీ మంత్రి శ్రీ పట్టాభిరామారావు గత 7 వ తేదీ శనివారం 9.30 గంటలకు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి మాజీ కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ విజయభాస్కర రెడ్డి, మాజీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పాల్గొనగలరు.

ఈ ప్రదర్శనం నిర్వహణాధికారి శ్రీ కె కేశవాచారి వారికి స్వాగతమిచ్చి ప్రదర్శనంలోని వివిధ శాఖలను వారికి తీసుకొనివెళ్ళి చూపించారు.

ప్రతి నుంచి గింజలను వేరుచేయడం, నూలు పడకడం, బట్టలు నేయడంవంటి గ్రామీణ పరిశ్రమలను, తేళ్ళ పరిశ్రమ, పేము అల్లడం, దారపు అల్లడం, మట్టి పాత్రలుచేయడం మొదలైన వాటిని ఈ ప్రదర్శనంలో ఏర్పాటు చేశారు.

ప్రదర్శనాలను ఎరుగు చక్కటి మంచి పాత్ర కూడా నిర్మించారు. అందులోనే సబ్సిడీ పథకం వివరాలుగల బార్డులను, పోస్టులను మందడుగులో ప్రదర్శించారు.

ప్రదర్శనాలను మధ్యభాగంలో ఖాదీ గ్రామోద్యోగ భవనాన్ని కూడా నిర్మించినది, అందులో రకరకాల అర్థం, అర్థరుపుల్కా, గ్రామపరిశ్రమల వస్తువులను ప్రదర్శనకు పెట్టారు.

కనకదుర్గ రేవు ధర్మపురి ఇటీవలనే ఇక్కడ ఇరిగి పెద్దరేవుకు రాయలకి తీసుకు రావాలని ఇండియా వాణిజ్యమండలి కోరింది.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 28

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 9th August, 1965 (23rd August, 1965 for applicants from abroad).

Posts at S. Nos. 1, 4, 6 and 14 and five posts at S. No. 8 permanent. Posts at S. Nos. 16, 17 and 18 temporary but likely to be made permanent. Posts at S. Nos. 2, 5, 7 and 15 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 3, 9, 11, 12, 13 and 19 and five posts at S. No. 8 temporary but likely to continue. Post at S. No. 10 temporary.

Posts at S. Nos. 15 and 19 and one post at S. No. 8 reserved for Scheduled Castes; one post each at S. Nos. 8 and 16 reserved for Scheduled Tribes candidates, if such suitable candidates available otherwise treated as unreserved.

1. ONE SUPERINTENDING ENGINEER (GENERATION), DELHI ELECTRIC SUPPLY UNDERTAKING, MUNICIPAL CORPORATION OF DELHI. Pay Rs. 1300—60—1600—100—1800. Age 45 years and below. Relaxable for Government servants and employees of Municipal Corporation of Delhi. Qualifications essential (i) Degree in Electrical or Mechanical Engineering from a recognised University or equivalent. (ii) At least 10 years' experience in a responsible position in large Electric Supply Undertaking in Operation and Maintenance of Thermal Power Stations, preferably of those of 30 MW or more. Additional experience in operation and maintenance of diesel generating sets will be preferred.

2. TWO DEPUTY DRILLING ENGINEERS, GEOLOGICAL SURVEY OF INDIA, MINISTRY OF STEEL AND MINES. Pay Rs. 700—40—1100—50/2—1250. Higher initial pay upto Rs. 900 only. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering or Mining Engineering of a recognised University or Institute; *OR* Diploma in Mining of the Indian School of Mines & Applied Geology, Dhanbad or equivalent. (ii) Training in different methods of drilling including Diamond and Rotary Drilling. (iii) About 6 years' experience in drilling, different formations with various types of drilling machines and with different cores of diameters; completion of about 20,000 ft. of drilling up-to-date including some angle hole drilling.

3. ONE ASSISTANT DIRECTOR (GRADE I), SMALL SCALE INDUSTRIES ORGANISATION, DEPARTMENT OF INDUSTRY. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Chemistry or Industrial Chemistry or Degree in Chemical Technology or Chemical Engineering from a recognised University/Institution or equivalent. (ii) About 3 years' experience in a responsible capacity in a technical organisation or industrial concern of repute in Fine Chemicals, Rubber and Plastics or other Allied Trades.

4. TWO LECTURERS (SENIOR SCALE) IN ELECTRICAL ENGINEERING, DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. *Qualifications essential: Bachelor's* degree in Electrical Engineering of a recognised University or equivalent.

5. ONE DRILLER IN THE GEOLOGICAL SURVEY OF INDIA, MINISTRY OF STEEL & MINES (DEPTT. OF MINES & METALS). Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Higher initial pay upto Rs. 475 only. Age 35 years and below. Qualifications essential (i) Matriculation or S.S.L. Certificate or equivalent. (ii) Practical experience in exploratory drilling to the extent of 5,000 ft. largely in Diamond Core Drilling. (iii) Knowledge of servicing maintenance and repairs of drilling machines and pumps and of recording bore hole logs.

6. ONE LECTURER (GRADE I) IN CIVIL ENGINEERING, POLYTECHNIC INSTITUTE, NARSINGHAR, TRIPURA. Pay Rs. 350—350—380—380—30—590—30—770—40—850. Age 40 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised University or equivalent. (ii) Adequate teaching experience.

7. ONE ASSISTANT INSTRUCTOR (ENGINES), CENTRAL INSTITUTE OF FISHERIES OPERATIVES, ERNAKULAM, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential: Degree in Mechanical/Automobile/Marine Engineering of a recognised University or equivalent; *OR* (i) Diploma in Mechanical Engineering or Automobile or Marine Engineering from a recognised University/Institution or equivalent. (ii) About 5 years' practical experience of handling machines in a recognised workshop.

8. TEN DISTRICT MEDICAL OFFICERS IN THE MEDICAL DEPARTMENT OF THE SUPERIOR REVENUE ESTABLISHMENT OF INDIAN RAILWAYS, MINISTRY OF RAILWAYS. Pay Rs. 700—40—1100—50/2—1300 plus a restricted non-practising allowance of 20% of pay. Age 42 years and below for all including Government servants. Qualifications essential (i) A medical qualification included in the first or the second schedule or Part II of the 3rd schedule (other than licentiate qualifications) to the I.M.C. Act, 1956. Holders of educational qualifications included in Part II of the 3rd schedule should fulfil the conditions stipulated in section 13(3) of the I.M.C. Act, 1956. (ii) Post-graduate qualification in General Surgery e.g. M.S., F.R.C.S., F.A.C.S. or equivalent. (iii) 7 years' standing in the profession with at least 5 years' work in a responsible position in connection with the specialty.

